పయ్యావుల డ్రామాలను నమ్మకండి

• ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి శంకరనారాయణ



వజ్రకరూరు మండలం గడేహోతూరులో ప్రచారం చేస్తున్న విశ్వేశ్వరరెడ్డి, శంకరనారాయణ



గడేహోతూరులో వై.విశ్వేశ్వరరెడ్డి, శంకరనారాయణను గజమాలతో సత్కరిస్తున్న నాయకులు

వజ్రకరూరు: ఎన్నికలప్పుడు మాత్రమే ప్రజలకు కనిపించే పయ్యావుల డ్రామాలను నమ్మొద్దని ఉరవకొండ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి మాలగుండ్ల శంకరనారాయణ ప్రజలను కోరారు. శనివారం చిన్నహోతూరు, గడేహోతూరు, పొట్టిపాడులో ఇంటింటా మన విశ్వన్న కార్యక్రమం నిర్వహించారు. గడేహోతూరులో ఏర్పాటు చేసిన సభలో విశ్వేశ్వరరెడ్డి, శంకరనారాయణ మాట్లాడుతూ ఎన్నికలొస్తేనే పయ్యావుల కేశవ్‌కు ప్రజలు గుర్తుకు వస్తారన్నారు. గెలిచిన తర్వాత ఏనాడూ ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోలేదన్నారు. ఎన్నికల కోసం డబ్బుల సంచులతో ప్రజల వద్దకు వెళ్తున్నాడన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం పరితపించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరో మారు ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచులు సురేంద్ర, బాల్యంసుంకులమ్మ, గ్రామ సచివాలయ కన్వీనర్ పార్వతి, ఎంపీటీసీ నాగలక్ష్మి, ఎంపీపీ రమావత్‌దేవి, మండల కన్వీనర్ సోమశేఖర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సుశీలమ్మ, బీసీసెల్ కార్యదర్శులు వశికెరరమేష్, విజయ్‌కుమార్, రైతు విభాగం కార్యదర్శి వెంకటరెడ్డి, వైఎస్సా ర్‌సీపీ, తిమ్మారెడ్డి,పరమేష్, నాగరాజు,కరిబసి, ఓబుశేసు, అట్టిలహరి, వెంకటేష్, గోవిందు, సుభాష్, ప్రసాద్‌రెడ్డి, పూజారి సురేష్,నా గేంద్ర, రామప్ప, కిశోర్ రెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వజ్రకరూరు: పేదలకు ఇంటి పట్టాలు పంపిణీ చేయడం చరిత్రాత్మకమని ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి మాలగుండ్ల శంకరనారాయణ అన్నారు. శనివారం చిన్నహోతూరులో ఇంటిపట్టాలు పంపిణీ చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ ప్రభంజనాన్ని ఆపలేరు

ఉరవకొండ: రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభంజనాన్ని ఎవరూ ఆపలేరని, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2024లో మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి తెలిపారు. శనివారం ఉరవకొండలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మరోసారి తనను ఉరవకొండ అభ్యర్థిగా అవకాశం కల్పించడం ఆనందంగా ఉందన్నారు. ఈసారి ఉరవకొండలో గెలిచి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కానుకగా ఇస్తామన్నారు. వైఎస్సార్‌సీపీ సీట్ల కేటాయింపులో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సామాజిక న్యాయం పాటించారని, 50 శాతం అత్యధికంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు కేటాయించడం చరిత్రాత్మకమన్నారు. కార్యక్రమంలో పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వీరన్న, పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు బసవరాజు, ఆసీఫ్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయదుందుభి ఖాయం

వజ్రకరూరు: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో అన్ని స్థానాల్లోనూ వైఎస్సార్‌సీపీ విజయదుందుభి ఖాయమని అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి మాలగుండ్ల శంకరనా రాయణ, ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డిఅన్నారు. శనివారం గడేహోతూరు గ్రామంలో వారు విలేకరులతో మాట్లాడారు. తమపై నమ్మకం ఉంచి ఎమ్మెల్యే, ఎంపీ స్థానాల్లో పోటీ చేసేందుకు అవకాశం ఇచ్చిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూలేనివిధంగా సామాజిక న్యాయానికి సీఎం వైఎస్ జగన్ పెద్దపీట వేశారన్నారు. సర్పంచులు సురేంద్ర, బాల్యం సుంకులమ్మ, గ్రామ సచివాలయ కన్వీనర్ పార్వతి, ఎంపీపీ రమావత్ దేవి, ఎంపీటీసీ నాగలక్ష్మి, మండల పార్టీ కన్వీనర్ సోమశేఖర్‌రెడ్డి, సీనియర్ నాయకులు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ముస్లింలకు ఇఫ్తార్ విందు



ఇఫ్తార్ విందులో పాల్గొన్న విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ: స్థానిక గుంతకల్లు రోడ్డులోని ఉరవకొండ పీఏసీఎస్ చైర్మన్ వడ్లహాజీ షేక్షావలి, పార్టీ యువజన విభాగం జిల్లా కార్యదర్శి వడ్లసలీం, వడ్లషామీర్ ఆధ్వర్యంలో పట్టణంలోని అన్ని మసీదుల ముస్లింలకు శనివారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి ఇఫ్తార్ విందులో పాల్గొని, ముస్లింలకు వడ్డించారు. అనంతరం ముస్లిం మతపెద్దలతో పాటు ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించారు.

ఇంటింటా ఎన్నికల ప్రచారం



బేలోడులో సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న మెట్టు విశ్వనాథరెడ్డి

గుమ్మఘట్ట: మండలంలోని బేలోడు, నేత్రపల్లి, జె.వెంకటంపల్లి గ్రామంలో యువ నాయకుడు మెట్టు విశ్వనాథరెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఎన్నికల ప్రచారం చేశారు. ఎంపీపీ భవాని, సర్పంచులు ఉమేష్‌రెడ్డి, వినూత, అనిల్,రాజేష్, విశ్వనాథరెడ్డి, ఎర్రిస్వామిరెడ్డి, రాయదుర్గం జెడ్పీటీసీ మల్లికార్జున, ఎంపీటీసీలు శ్యామలమ్మ, గోవింద, ఈరన్న, మండల కన్వీనర్ గౌని లక్ష్మీకాంతారెడ్డి, జెడ్పీ మాజీ సభ్యులు వన్నప్ప, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవిందు, బీసీ సెల్ శివకుమార్, మాజీ కన్వీనర్ అశ్వర్థరెడ్డి, లక్ష్మీరెడ్డి, బేలోడు రామాంజనేయులు, వైస్ సర్పంచ్‌లు రామాంజనేయులు, వన్నూరుస్వామి, శ్రీనివాసులు, నాయకులు గొల్లఈరన్న రంగచేడు వెంకటేశులు, గురుస్వామి, హేమిరెడ్డి, లక్ష్మీరెడ్డి, శీన, నాగేంద్రప్ప, హనుమంతరెడ్డి,ఆర్టీ కాంతారెడ్డి, కొత్తపల్లి సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

మసీదులో ఇఫ్తార్ విందు



ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లింలు

రాయదుర్గంటౌన్: ఓబుళాచారి రోడ్డులోని మక్కా మసీదులో శనివారం సాయంత్రం ఇఫ్తార్ విందు జరిగింది. కాలనీకి చెందిన కొందరు ముస్లిం యువకులు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. సాయంత్రం ఉపవాస దీక్ష విరమించి మగ్‌రిబ్ నమాజ్ అనంతరం ముస్లింలు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. దాదాపు వెయ్యి మంది ఇఫ్తార్‌కు హాజరయ్యారు. మసీదు ఇమామ్ ముఫ్తి నూర్ మహమ్మద్ మాట్లాడుతూ రంజాన్ మాసంలో ఇఫ్తార్ ఇవ్వడం పుణ్యకార్యమన్నారు.

సొంతింటి కల నెరవేర్చిన ఘనత జగన్‌దే



రిజిస్ట్రేషన్ పత్రాలు అందిస్తున్న శివరామిరెడ్డి

వజ్రకరూరు: పేదల సొంతింటి కల నెరవేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి అన్నారు. శనివారం కొనకొండ్లలో ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ యువనేత వై.భీమిరెడ్డి తదితరులు లబ్ధిదారులకు ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేశారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ పేదలకు ఇంటిస్థలాలు అందించడంతోపాటు వారికి హక్కులు కల్పిస్తూ ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసి, పత్రాలు ఇవ్వడం చారిత్రాత్మకమన్నారు. కార్యక్రమంలో సర్పంచులు నంచర్ల ఇందిరమ్మ, ఎంపీటీసీలు పాపన్న, మునయ్య, ముద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న దృశ్యం

ఉరవకొండ: రూ. 8.47లక్షలు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి చేతుల మీదుగా శనివారం అందించారు. వజ్రకరూరు మండలంలోని ఎమ్మెల్సీ స్వగ్రామం కొనకొండ్లలో చెక్కుల పంపిణీ చేపట్టారు. విడపనకల్లు మండలం కడదరబెంచికి చెందిన కొండారెడ్డి రూ.60 వేలు, కొనకొండ్లకి చెందిన కొత్తపల్లి వెంకటేసులు రూ.4 లక్షలు, మంగే శ్రీనివాసులుకు రూ.36వేలు, కూడేరు మండలం ఉదిరికొండకు చెందిన బోయ నారాయణయమ్మ రూ.50 వేలు, విడపనకల్లు మండలం ఉండబండకు చెందిన గంగమ్మ రూ.50 వేలు, కూడేరు మండలం ఉదిరికొండకు చెందిన పాటిల్ సుబ్బారెడ్డి రూ.85 వేలు, ఉరవకొండకు చెందిన బోయ రామాంజనమ్మ రూ.22 వేలు, కూడేరు మండలం మరుట్ల–2 గ్రామానికి చెందిన జూటూరు లక్ష్మికి రూ.15వేలు, గుంతకల్లు మండలం పాతగుంతకల్లుకు చెందిన చెట్నేపల్లి జశ్రితకు రూ.40 వేలు, ఉరవకొండ మండలం షేక్షానుపల్లికి చెందిన పార్వతీకి రూ.19 వేలు, ఉరవకొండలోని పాతపేటకు చెందిన దండా విశాలాక్షికు రూ.30వేలు, ఉదిరిపికొండకు చెందిన నిశాంత్ రెడ్డికి రూ.35 వేలు అందించారు.

కేపీదొడ్డిలో టీడీపీకి భారీ షాక్



కేపీదొడ్డిలో పార్టీలో చేరిన టీడీపీ నాయకులతో మెట్టు గోవిందరెడ్డి

రాయదుర్గం: గుమ్మఘట్ట మండలం కేపీదొడ్డిలో టీడీపీకి బిగ్‌షాక్ తగిలింది. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాలవ శ్రీనివాసులు తనయుడు భరత్ అత్తగారి ఊరులో ఆ పార్టీలో చీలిక ఏర్పడింది. గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు బీఎస్ వాల్మీకి చిన్న శెట్టిప్ప, బీఎస్ వాల్మీకి ఎర్రిస్వామి ఆధ్వర్యంలో నాయకులు బీఎస్ మహేష్, బీ సురేష్, బోయ తిప్పేసామి, బోయ ధనుంజయ్య, బోయ హరీష్, బోయ జయన్న, బోయ రామాంజనేయులు, హరిజన నింగప్ప ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి సమక్షంలో శనివారం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన బీఎస్ శెట్టిప్ప, బీఎస్ ఎర్రిస్వామి మాట్లాడుతూ టీడీపీని స్థాపించినప్పటి నుంచి పార్టీలో క్రియాశీలకంగా పనిచేశామన్నారు. కనీస గుర్తింపులేదన్నారు. జగనన్న ప్రభుత్వంలో పార్టీలకతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందించారన్నారు. తాము సంక్షేమ పాలనకు ఆకర్షితులమై వైఎస్సార్‌సీపీలో చేరామన్నారు. కార్యక్రమంలో కేపీదొడ్డి ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వానికి పట్టం కట్టండి

రాయదుర్గంటౌన్: త్వరలో జరగనున్న ఎన్నికల్లో సంక్షేమ ప్రభుత్వానికి పట్టం కట్టాలని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వకర్త, ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని 8,9 వార్డుల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, కౌన్సిలర్ ముదిగల్లు చన్నవీరస్వామి, పట్టణ కన్వీనర్లు అరవా శివప్ప, శ్రీనివాసరెడ్డి, పార్టీ శ్రేణులతో కలిసి 'ఇంటింటికీ వైఎస్సార్ సీపీ' కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ పథకాలతో జరుగుతున్న మేలును వివరించారు. త్వరలో జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలుపించాలని కోరారు.

వంచన,మోసం..టీడీపీ నైజం : వంచన, మోసం చేయడం టీడీపీ నైజమని సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి అన్నారు. టీడీపీ పాలనలో మంచి జరిగిందా? జగనన్న పాలనలో మంచి జరిగిందా అనే విషయాన్ని ఆలోచించుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ వలిబాష, వైఎస్సార్ సీపీ నాయకుడు పొరాళ్ల శివకుమార్, కౌన్సిలర్లు శారదమ్మ, శ్రీనివాసరెడ్డి, ప్రతాప్, కోఆప్షన్ సభ్యుడు నజీర్, వార్డు ఇన్‌చార్జ్‌లు గంగాధర్, బషీర్ అహ్మద్, నిజాముద్దీన్, కృష్ణమూర్తి, రామాంజనేయులు, పైతోట రఘు, ఏటూరి మహేష్, అజయ్, మాజీ కౌన్సిలర్ రఘురాం, సురేష్, అమరేష్ పాల్గొన్నారు.

చంద్రబాబుకు శాశ్వత గుణపాఠం తప్పదు

రానున్న ఎన్నికల్లో ప్రతి చేతిలో టీడీపీ అధినేత చంద్రబాబుకు శాశ్వత గుణపాఠం తప్పదని నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి అన్నారు. శనివారం ఉదయం పట్టణంలోని 15వ వార్డులోని ముత్తరాసి కాలనీ, భంభంస్వామి లేఅవుట్‌లో ఒక్కొక్కటి చొప్పున రూ.5.50 లక్షల సీఎండీఎఫ్ నిధులతో ఏర్పాటు చేసిన నూతన తాగునీటి ట్యాంకులను మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ వలిబాష, కౌన్సిలర్ శ్రీలక్ష్మీతో కలిసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల కాలంలో నియోజకవర్గంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పెద్దపీట వేసినట్లు తెలిపారు. జరగబోవు ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్లు అరవా శివప్ప, శ్రీనివాసరెడ్డి (కౌన్సిలర్), మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ మేకల శ్రీనివాసులు, కౌన్సిలర్లు గౌని లావణ్య, బండి అజయ్, షబ్బీర్, డిష్ గోవిందు, వన్నూరుస్వామి, వార్డు ఇన్‌చార్జ్‌లు తిమ్మరాజు, బషీర్ అహ్మద్, గంగాధర్‌యాదవ్, నిజాముద్దీన్, కృష్ణమూర్తి, ఏటూరి మహేష్, పైతోట రఘు, అజయ్, ఆనంద్ పాల్గొన్నారు.



ఇంటింటా ప్రచారం చేస్తున్న మెట్టు గోవిందరెడ్డి

మరోసారి జగన్‌ను ఆశీర్వదించండి



ఇళ్ల పట్టాలను అందిస్తున్న ఎంపీ రంగయ్య



అమరజీవి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రంగయ్య

• వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి తలారి రంగయ్య

కళ్యాణదుర్గం: నియోజకవర్గంలో ప్రతి గడపకూ సంక్షేమం అందించాం..మరోసారి వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య కోరారు. శనివారం స్థానిక ఇందిరమ్మ కాలనీలో ఎంపీ స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలపై అడిగి తెలుసుకున్నారు. ప్రతి కుటుంబానికీ సీఎం జగన్ లబ్ధి చేకూర్చారని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ నర్సారెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజ్ కుమార్, వైస్ చైర్మన్ జయం ఫణి, మున్సిపల్ కౌన్సిలర్లు లక్ష్మన్న, అర్చన, కోఆప్షన్ సభ్యులు అఫ్జల్, సురేష్, సీనియర్ నాయకులు సుదీర్, తిరుమల వెంకటేశులు, నరేంద్రరెడ్డి, రామచంద్ర, రేవన్న గౌడ్, కిరీటీ, గోళ్ల సూరి, నరేష్, కరిటీ, రాము, రాజు పాల్గొన్నారు.

అమరజీవి సేవలు చిరస్మరణీయం

అమరజీవి పొట్టి శ్రీరాములు రాష్ట్రానికి చేసిన సేవలు చిరస్మరణీయమని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య అన్నారు. శనివారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో అమరజీవి జయంతి వేడుకలు నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక గాంధీ సర్కిల్‌లో అన్నదానం చేశారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ రాజ్‌కుమార్, వైస్ చైర్మన్ జయం ఫణి, సచివాలయ కన్వీనర్ అర్చన, ఆంజినేయులు, మాజీ మండల కన్వీనర్ తిరుమల వెంకటేశులు, కౌన్సిలర్ లక్ష్మన్న, నాయకులు కిరిటీ యాదవ్, రేవన్న, బిక్కిహరి, పరంధామరెడ్డి, శ్రీకాంత్, హేమ, టైలర్ శీను, అశోక్, రాము, రాజు, రామిరెడ్డి, నాగేంద్ర, ఉమేష్ పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి పేదలకు వరం

సీఎం సహాయ నిధి పేదలకు వరమని కళ్యాణదుర్గం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ తలారి రంగయ్య అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో పలువురికి సీఎం సహాయ నిధి చెక్కులను అందించారు. ఈ సందర్భంగా సుమారు నియోజకవర్గంలో 12 మంది లబ్ధిదారులకు సంబంధించి రూ.8.39 లక్షల చెక్కులను ఎంపీ అందించారు.

బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు

కణేకల్లు: మండల కేంద్రంలో ఓ పదో తరగతి విద్యార్థినికి తల్లిదండ్రులు పెళ్లి చేయాలనే చేస్తున్న ప్రయత్నాన్ని అడ్డుకున్నారు. స్థానిక హైస్కూల్‌లో చదువుతున్న ఓ విద్యార్థినిని బంధువుల అబ్బాయికి ఇచ్చి పెళ్లి చేయాలని నిశ్చయించారు.ఈనెల 14న నిశ్చితార్థం కూడా చేశారు. పబ్లిక్ పరీక్షలు ముగియగానే పెళ్లి చేయాలని నిర్ణయించుకున్నారు. విషయాన్ని మహిళా పోలీస్ మనస్వినికి సమాచారం అందడంతో ఆమె ఐసీడీఎస్ సీడీపీఓ యల్లమ్మకు తెలియజేసింది. ఆమె ఎంఈఓకు తెలియజేయగా.. ఆయన హెచ్‌ఎం మల్లికార్జునరావు, ఎమ్మార్సీ సిబ్బంది అక్కడికి పంపారు. సీడీపీఓ, మహిళా పోలీసులు, వీఆర్వో ప్రదీప్, హెచ్‌ఎం, సీఆర్పీ రాజేష్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి బాలిక తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. దీంతో బాలిక తల్లిదండ్రులు పెళ్లి చేయాలన్న యోచనను విరమించుకున్నారు. ఇదిలా ఉండగా, పెళ్లి ప్రయత్నాన్ని అడ్డుకునే విషయంలో మండల విద్యాధికారులు అలసత్వం ప్రదర్శించారని విమర్శలు రావడంతో డీఈఓ వారికి షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు సమాచారం.

విషజ్వరంతో బాలుడి మృతి



మృతి చెందిన బాబా ఫక్రుద్దీన్

రాయదుర్గం రూరల్: జుంజురాంపల్లిలో బాబా ఫక్రుద్దీన్ (12) అనే బాలుడు విషజ్వరంతో శుక్రవారం రాత్రి మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి. కౌసర్‌బాను, షబ్బీర్ దంపతుల కుమారుడు ఫక్రుద్దీన్ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్నాడు. వారం క్రితం అతడికి జ్వరం రావడంతో తల్లిదండ్రులు ఆర్‌ఎంపీలతో వైద్యం చేయించారు. జ్వరం తగ్గకపోవడంతో రెండు రోజుల క్రితం రాయదర్గం ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లి ప్రథమ చికిత్స చేశారు. మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వాస్పత్రికి తరలించగా.. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందిందని తల్లిదండ్రులు బోరున విలపించారు.

నెమలి వాహనంపై చంద్రమౌళీశ్వరుడు



నెమలి వాహనంపై విహరిస్తున్న చంద్రమౌళీశ్వరస్వామి

ఉరవకొండ: గవిమఠం చంద్రమౌళీశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి వారు శనివారం నెమలివాహనంపై విహరించారు. ప్రత్యేక పూజల అనంతరం స్వామి ఉత్సవ మూర్తిని ఊరేగింపుగా తీసుకొచ్చి, ప్రత్యేక వాహనంలో కొలువుదీర్చారు. కార్యక్రమంలో గవిమఠం ఉత్తరాధికారి కరిబసవ రాజేంద్రస్వామి, సహాయ కమిషనర్ చిట్టెమ్మ, ఏజెంట్ రాజన్నగౌడ్ పాల్గొన్నారు.

ఇంటి రిజిస్ట్రేషన్ పత్రాల అందజేత

కూడేరు: మండలంలో 588 మందికి జగనన్న కాలనీల్లో ఇంటి స్థలాలు మంజూరై ఇళ్ల నిర్మించుకున్న లబ్ధిదారులకు ఆయా సచివాలయాల్లో ఇంటి రిజిస్ట్రేషన్ పత్రాలను అందించారు. చోళసముద్రం సచివాలయ పరిధిలో 9, గొటుకూరులో 44, ఇప్పేరులో 141, కమ్మూరులో 49, కూడేరు–1లో 144, పి.నారాయణపురంలో 20, తిమ్మాపురంలో 36, ఉదిరిపికొండలో 42, కూడేరు–2 సచివాలయ పరిధిలో 103 మంది లబ్ధిదారులు పత్రాలు పొందారు.

ప్రచార ఫ్లెక్సీల తొలగింపు

రాయదుర్గంటౌన్: సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో కోడ్ కూడా అమలులోకొచ్చింది. ఎన్నికలు ముగిసే వరకూ ఎన్నికల నియామళి కచ్చితంగా పాటించాల్సి ఉంటుంది. ఇందులో భాగంగా కోడ్ అమల్లోకి వచ్చిన తక్షణమే పట్టణ ప్రణాళిక విభాగం ఆధ్వర్యంలో పట్టణంలోని రాజకీయ నేతల విగ్రహాలకు ముసుగులు వేశారు. ప్రచార ఫ్లెక్సీలు, ఇతర పార్టీల జెండాలను తొలగించే పనిలో మున్సిపల్ సిబ్బంది నిమగ్నమయ్యారు.

అంజన్నకు అభిషేకం



బొమ్మనహాళ్: ప్రసిద్ధి చెందిన నేమకల్లు అంజన్నకు శనివారం అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి మూలవిరాట్‌ను పట్టు వస్త్రాలు, పుష్పాలతో అలంకరించారు. అర్చకుడు అనిల్‌కుమార్‌స్వామి ఆధ్వర్యంలో పురోహితులు కుంకుమార్చన, పంచామృతాభిషేకం, ఆకుపూజ చేశారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

బ్రహ్మసముద్రం : మండలంలోని వేపులపర్తిలోని జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పరీక్ష సామగ్రిని శనివారం పంపిణీ చేశారు. పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 60 మంది విద్యార్థులకు ఎంపీటీసీ బసప్ప , వైఎస్సార్‌సీపీ నాయకులు మంజునాథ 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు రాయనున్న విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు సంజీవ, శరణప్ప , మాలింగ, శివ మూర్తి , ఆంజనేయులు , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మిర్చి రైతులపై కేసుల నమోదు

రాయదుర్గం రూరల్: వడ్రహొన్నూరుకు చెందిన మిర్చి రైతులపై కర్ణాటకలోని బ్యాడిగి పోలీస్‌స్టేషన్‌లో కేసులు నమోదయ్యాయి. ఎండు మిర్చి క్రయ,విక్రయాలకు పేరొందిన కర్ణాటకలోని బ్యాడిగిలో గత సోమవారం ధర లేదని కర్ణాటక మిర్చి రైతులు ఆందోళన చేశారు. ఈ క్రమంలో మిర్చి పంటను తగలబెట్టారు. మంటలను అదుపు చేయడానికి వచ్చిన అగ్నిమాపక యంత్రానికి కూడా నిప్పుపెట్టారు. అదే సమయంలో మిర్చి పంటను విక్రయించడానికి వెళ్లిన వడ్రహొన్నూరు రైతులు కురుబ మల్లికార్జున, కురుబ ఆంజనేయులు, కురుబ నటరాజు, బోయ వన్నూరుస్వామిపైనా కేసులు నమోదయ్యాయి. సీసీ పుటేజీలు, మార్కెట్‌లోని కమీషన్ ఏజెంట్ల వద్ద నమోదైన పేర్ల ఆధారంగా వడ్రహొన్నూరుకు చెందిన రైతులను కర్ణాటక పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు అర్బన్ సీఐ శ్రీనివాసులు శనివారం తెలిపారు.

కల్వర్టు పనులు ప్రారంభం

ఉరవకొండ: పట్టణంలోని ఎస్సీ కాలనీలో శనివారం కల్వర్టు నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయి. సర్పంచ్ లలితమ్మ ఆధ్వర్యంలో రూ.లక్ష ఎఫ్ఎఫ్‌సీ నిధులతో పనులు ప్రారంభించారు.

వైఎస్సార్ సీపీ నేతకు పరామర్శ

కూడేరు: మండలంలోని కలగళ్లకు చెందిన వాటర్ షెడ్ చైర్మన్, వైఎస్సార్ సీపీ నేత భాస్కర్‌రెడ్డి తల్లి మాలమ్మ శనివారం మృతి చెందింది. ఎంపీపీ నారాయణ రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బైరెడ్డి రామచంద్రారెడ్డి, పలవురు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు కలగళ్లకు వెళ్లి మాలమ్మ మృతదేహంపై పూల మాలలు వేసి నివాళులర్పించారు.

కుక్కలదాడిలో 10 గొర్రె పిల్లలు మృతి

శెట్టూరు: చెర్లోపల్లిలో కుక్కలదాడిలో పది గొర్రె పిల్లలు మృతి చెందాయి. గ్రామానికి చెందిన గంగాధర్ గొర్రెల మందపై అర్ధ రాత్రి కుక్కలు దాడి చేశాయి. రెండు నెలలు వయస్సున్న పది గొర్రెపిల్లలను చంపేశాయి.

మహిళ మృతదేహం లభ్యం

వజ్రకరూరు: కొనకొండ్ల సమీపంలోని హంద్రీనీవా ప్రధాన కాలువలో ఓ మహిళ మృతదేహాన్ని స్థానికులు గుర్తించి, పోలీసులకు శనివారం సమాచారం అందించారు. ఎస్ఐ నరేష్ తన సిబ్బందితో అక్కడికి చేరుకొని మృతదేహాన్ని బయటకు తీయించారు. శవపరీక్షల నిమిత్తం మృతదేహాన్ని గుంతకల్లు ఆస్పత్రికి తరలించారు. కర్నూలు జిల్లా చిప్పగిరి మండలానికి చెందిన సుభద్రమ్మగా గుర్తించినట్లు ఎస్ఐ తెలిపారు.

రథానికి రూ.లక్ష విరాళం



విరాళం అందిస్తున్న దృశ్యం

కంబదూరు: మండల కేంద్రంలోని పురాతన మల్లేశ్వస్వామి నూతన రథం (తేరు)కు సర్పంచ్ పద్మావతమ్మ తిమ్మప్ప, సచివాలయ మండల కన్వీనర్ సాకే గంగాధర్ కుటుంబ సభ్యులు రూ.లక్ష విరాళం అందించారు. నగదు ఆలయ ధర్మకర్త మల్లూరి వెంకటేశులుకు శనివారం అందించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా కమిటీ సభ్యుడు నీలి శంకరప్ప, ఎంపీటీసీలు మీసేవ కుమార్, మల్లేష్, నాయకులు వసంతరాయుడు, చంద్ర, బేల్దారి రామకృష్ణ, గోపి, పవన్, రమేష్, తొర్లగట్ట అనిల్, వడ్డే ప్రసాద్, భీమసేనప్ప, బేల్దారి హనుమంతరాయుడు, మధు తదితరులు పాల్గొన్నారు.

'పది' పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లు

కూడేరు: ఈ నెల 18 నుంచి జరగనున్న పదోతరగతి పబ్లిక్ పరీక్షల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓ చంద్రశేఖర్ తెలిపారు. శనివారం కూడేరులోని హైస్కూల్‌లో చీఫ్ అధికారి దివాకర్, డిపార్ట్‌మెంట్ అధికారి నరహరి, కేజీబీవీలో చీఫ్ అధికారి తిమ్మప్ప, డిపార్ట్‌మెంట్ అధికారి రాఘవేంద్ర హాల్‌టికెట్ల నంబర్లు వేయించారు. హైస్కూల్‌లో 323, కేజీబీవీలో 188 మందిని కేటాయించినట్లు తెలిపారు.

208 కేసుల పరిష్కారం



లోక్ అదాలత్‌లో కేసులు రాజీ చేస్తున్న ఇన్‌చార్జ్ జడ్జి ఓంకార్

రాయదుర్గంటౌన్: కక్షిదారులు రాజీమార్గంతో కేసులను పరిష్కరించుకునేందుకు అత్యుత్తమ వేదిక 'జాతీయ లోక్ అదాలత్' అని ఇన్‌చార్జ్ జూనియర్ సివిల్ జడ్జి ఏ.ఓంకార్ పేర్కొన్నారు. శనివారం రాయదుర్గం కోర్టులో ఇన్‌చార్జ్ జడ్జి, మండల న్యాయసేవా అధికార సంస్థ చైర్మన్ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. జడ్జి మాట్లాడుతూ రాజీకి ఆమోదయోగ్యమైన క్రిమినల్, సివిల్ కేసులతోపాటు ఇతర కేసులకు శాశ్వతంగా పరిష్కారం లభిస్తుందన్నారు. అనంతరం జరిగిన లోక్ అదాలత్‌లో జడ్జి ఆధ్వర్యంలో రాజీమార్గంతో 208 వివిధ రకాల కేసులతోపాటు ఎస్‌టీసీ (పెట్టి కేసులు)లను పరిష్కరించారు. కార్యక్రమంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

పలు కేసుల పరిష్కారం



ఉరవకొండ ఫస్ట్‌క్లాస్ కోర్టు ప్రాంగణంలో లోక్‌అదాలత్ నిర్వహిస్తున్న దృశ్యం

ఉరవకొండ: స్థానిక ఉరవకొండ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్‌అదాలత్‌లో భాగంగా పలు కేసులు పరిష్కరించారు. ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ దుర్గా కళ్యాణి ఆధ్వర్యంలో లోక్ అదాలత్ నిర్వహించారు. ఇందులో సీసీ ఐపీసీ 3, బ్యాంకు కేసులు 12, బీఎస్ఎన్ఎల్ 4, ఎస్టీసీ 122 కేసులు మొత్తం 141 కేసులు పరిష్కారమయ్యాయి.

వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శిగా హనుమంతరెడ్డి



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన వైఎస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతరెడ్డి (ఫైల్)

ఉరవకొండ: వైఎస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కూడేరు మండలం పి.నారాయణపురానికి చెందిన కె.హనుమంతరెడ్డి నియమితులయ్యారు. శనివారం పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి నియామక ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈసందర్భంగా హనుమంతరెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యారంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారన్నారు. భవిష్యత్తులో పేద వర్గాల చదువులకు మరింత కృషి చేయాలన్నారు. తన ఎంపికకు సహకరించిన ఉరవకొండ సమన్వయకర్త విశ్వేశ్వరరెడ్డి, యువనేత ప్రణయ్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.